

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 14, జనవరి 2024 — 8 పేజీలు

రైతులకు అండగా రైతుసంఘం

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి రైతులు కే నాగ రాజా, ఏ హరి కుమార్, జగన్మోహన్ రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 2018 సంవత్సరంలో కమలాపురం మండలం పెద్ద చెప్పలి. బుడ్డాయి పల్లె, నాటుపల్లె తదితర గ్రామాల్లో వరి విత్తనాలు పెద్ద చెప్ప గ్రామంలోని నాగభూషణం నాగార్జున షాపులో కొనుగోలు చేసిన వరి విత్తనాలు నకిలీవి కావడంతో అవి వెన్ను రాక దిగుబడి పూర్తిగా తగ్గిపోవడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆందోళన చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. అదే సందర్భంలో వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి నాగభూషణం డీలర్ దగ్గర కొన్న వరి విత్తనాలు నకిలీవని అందువల్లనే పైరు అలా దిగుబడి రాకుండా పోయిందని చెప్పి శాస్త్రవేత్తలతో కూడిన రిపోర్టు ఇవ్వడం జరిగింది. అలాగే రైతులు కూడా కొంతమంది పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో అప్పటి జాయింట్ కలెక్టర్ శివారెడ్డి నష్టపోయిన రైతులకు అందరికీ నష్టపరిహారం చెల్లించాలని స్థానిక డీలర్ నాగభూషణం మరియు నాగార్జున నెల్లూరులోని వసుధ కంపెనీ యాజమాన్యం ప్రభాకర్ రెడ్డి పైన కేసు నమోదు చేయడంతో వారు రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని ఆ మేరకు కొంతమందికి మాత్రమే నష్టపరిహారం ఇచ్చి ఎక్కువ శాతం రైతులకు నష్టపరిహార ఇవ్వకుండా ఎగకొట్టేందుకు కుట్ర పన్నడం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది ఎందుకంటే నాగభూషణం దగ్గర కొన్న ప్రతి రైతుకు వారి విస్తీర్ణాన్ని బట్టి ఎన్ని ఎకరాలు కొన్నారు. ఎన్ని మూటలు వడ్లు కొన్నారు. అన్న విషయాన్ని తెలియజెప్పి వారందరికీ కూడా నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం డిమాండ్ చేస్తున్నాం. అందరి రైతులకు న్యాయం జరిగే వరకూ రైతు సంఘం అండగా ఉంటుందని ఆ దిశగా వ్యవసాయ అధికారులు షాపు డీలర్లు కంపెనీ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని లేకుంటే తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుందని హెచ్చరించారు.

చర్చల పేరుతో అంగన్వాడీలను మోసం చేస్తున్న ప్రభుత్వం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: గత 33 రోజులుగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని సమ్మె జరుగుతున్న ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చేయకుండా చర్చలు పేరుతో అంగన్వాడీలను జగన్ రెడ్డీ ప్రభుత్వం మోసం చేస్తున్నదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ నాయక్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరి కో కన్వినర్ సరోజమ్మ ఆరోపించారు. రాష్ట్ర వ్యాపితంగా సమ్మెలో భాగంగా 33వ రోజు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరుగుతున్న అంగన్వాడీల సమ్మెకు టీడీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ రెడ్డి, చామర్తి జగన్మోహన్ రాజు,సుగవాసి సుబ్రహ్మణ్యం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ 33 రోజులుగా ప్రభుత్వం అనేక ఇబ్బందులు, బెదిరింపులు సృష్టించిన ధైర్యంగా సమ్మెను కొనసాగిస్తున్న అంగన్వాడీలను వారు అభినందించారు. టీడీపీ అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు అంగన్వాడీలకు న్యాయం చేస్తారని తెలిపారు. అనంతరం అంగన్వాడీలకు మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ రెడ్డి చీరలు పంపిణీ చేశారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంతకాలు చేశారు. సమ్మె విరమణ చేయకపోతే కొత్త వారి ద్వారా సెంటర్లు నడుపుతామని చెప్పుడం కాదు ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వేతనాలు పెంచే వరకు సమ్మె వివిధ రూపాల్లో కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి, లంబాడీ హక్కుల సంఘం నాయకులు శంకర్ నాయక్ అంగన్వాడీలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమమే తన ధ్యేయం అని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ సమావేశ భవణంలో ఇంచార్జ్ కమీషనర్ వి.మునిరత్నం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బట్టలు, సరుకులు పంపిణి కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు తమ హక్కుల సాధనకోసం నిరసన కార్యక్రమం చేపడితే జగనన్నా ప్రభుత్వం వారికి ఇచ్చే అలవెన్సును జీతంలో కలిపి రూ.21వేలు జీతం ఇచ్చేలా అలాగే సంక్రాంతి పండుగను వెయ్యి రూపాయలు అందించేందుకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు. పట్టణాన్ని అందంగా తయారు చేయడంలో పారిశుద్ధ్య కార్మికులు తమ విధులను నిర్వహిస్తున్నారని, అలాంటి కార్మికులకు ఎంత ఇచ్చిన వారి రుణం తీర్చుకోలేమన్నారు. కరోనా టైంలో 20మందికి అదనంగా కార్మికులను తీసుకున్నామని వారికి రూ.12వేలు వేతనం ఇస్తామన్నారు. 90మందికి రూ.15వేలు వేతనం ఇవ్వాలని కమీషనర్‌ను కోరామన్నారు. ఎంతవరకు వీలు అవుతుందో చూసి వారికి రూ.15వేలు ఇచ్చేందుకు మరి కొంతకాలం పడుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వ కార్మికుల పట్ల శ్రద్ధ తీసుకోలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పారిశుద్ధ్య కార్మికుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని అన్నారు. కార్మికులు కూడ ఈ ప్రభుత్వం అయితే మేలు చేస్తుందే ఆయా ప్రభుత్వానికి అండదండలు అందించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, మున్సిపల్ శానిటరీ అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

శనగల వ్యాపారి పరారీ..!

నిండా మునిగిన రైతన్నలు-రూ.3.63కోట్లతో అదృశ్యం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం వీరపునాయునిపల్లె మండలంలోని ఓ గ్రామానికి చెందిన శనగల వ్యాపారి రైతుల నెత్తిన కుచ్చుటోపీ పెడుతూ రూ.3.63 కోట్లతో పరారైన ఘటన ఈ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. సదరు వ్యక్తి గత 13 ఏళ్లుగా శనగల వ్యాపారం చేస్తూ రైతులతో సత్సంబంధాలు కొనసాగించేవారు. ఈ క్రమంలోనే అతని పట్ల రైతులు నమ్మకం ఉంచి తాము పండించిన శనగ ఉత్పత్తులను సదరు వ్యాపారికి విక్రయించేవారు. కొంత మొత్తాన్ని అప్పుగా కూడా ఇచ్చారు. మొత్తంగా సుమారు 40మందికి సంబంధించి రూ.3.63 కోట్లు సదరు వ్యక్తి బాకీ పడ్డారు. ఈ నేపథ్యంలో అకస్మాత్తుగా సదరు వ్యాపారి కనిపించకుండా పోవడంతో రైతన్నలు లబోదిబోమంటున్నారు. ఇప్పటికే వీరపునాయునిపల్లె పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు జిల్లా ఎస్పీని కూడా బాధితులు కలిసి మొరపెట్టుకున్నట్లు సమాచారం. వీరపునాయునిపల్లె మండలంలోని ఉరుటూరు, బుసిరెడ్డిపల్లె, వెంకటాపురంతో పాటు పలు గ్రామాలకు చెందిన వారు బాధితులుగా ఉన్నారు.

సర్వం కోల్పోయాం

రైతుల వద్ద నుండి అప్పుగా శనగలను కొనుగోలు చేసి ఉండడంతో పలువురు రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ కష్టార్జితాన్ని సర్వం కోల్పోవాల్సి వచ్చిందని తాము అప్పుల ఊబిలో కూరుకుపోయామని కర్షకులు గగ్గోలు పెడుతున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటల దిగుబడులను అప్పుగా వ్యాపారికి విక్రయించి మోసపోయామని రైతులు వాపోతున్నారు.

బిజెపి నుండి దేశాన్ని రక్షించుకోవాలి సిపిఐ

విశాలాంధ్ర-బి కొత్తకోట: మతోన్మాద బిజెపి నుండీ దేశాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ప్రతి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త పైనా,దేశ పౌరులందరి పైనా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు పేర్కొన్నారు.శనివారం స్థానిక బెంగళూరు రోడ్డు నందు గల కార్యాలయం నందు ఆ పార్టీ నియోజకవర్గపు కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా పి.ఎల్. నరసింహులు,జిల్లా కార్యవర్గ సభ్యులు టి. కృష్ణప్ప లు హాజరై అనంతరం వారు మాట్లాడుతూబీ బీజేపీ కేంద్రంలో అధికారం చేపట్టాక ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి దేశ ప్రజల ప్రాథమిక హక్కులను హరిస్తోందని,ఆదివాసీల భూములను కబ్జా చేసేందుకు బిజెపి చేసిన కుట్రలో భాగంగా తీసుకువచ్చిన భూసేకరణ విధానం తప్పులతడకగా ఉందన్నారు.నల్ల చట్టాలపై దేశవ్యాప్తంగా జరిగిన రైతు ఉద్యమంలో కేంద్రం ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయలేదన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎలాగైనా అధికారం చేజిక్కించుకోవాలని బిజెపి కుట్రలు పన్నుతోందని, రాముడు పేరుతో ప్రజల్లో భావోద్వేగాలు రెచ్చగొట్టి ఓట్లు పొందాలని చూడడం చాలా దారుణమన్నారు.దేశంలోని ప్రజానీకం పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు, పన్నులభారాలు, పెట్రోల్, డీజిల్,వంటగ్యాస్ ధరల పెంపు,నిరుద్యోగం తదితర ఇబ్బందులతో సతమతమవుతున్నా కూడా బిజెపి సర్కార్ ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బిజెపికి ఆ పార్టీకి మద్దతిస్తున్న ప్రాంతీయ పార్టీలను ఓడించేందుకు కార్మికులు,కర్షకులు అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.. ఈ సమావేశంలో నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎస్. బషీర్ ఖాన్,డి.చిన్న రెడ్డప్ప,కే.అంజన్నప్ప,ఎం. అష్రఫ్ అల్లి,జి.రఘునాథ్, పి.జవహర్ బాబు,ఎస్. తంబయ్య శెట్టి,హెచ్. షమీవుల్లా,జె.ఆనంద్,పి. నారాయణస్వామి,కే.శంకర,బి.గంగులప్ప,నిజాముద్దీన్,దయాకర్,లక్ష్మన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో 30 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-జమ్మలమడుగు : జమ్మలమడుగు మండలం లోని గూడెం చెరువు గ్రామంలో పర్యటించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి, భూపేష్ సుబ్బరామిరెడ్డిల సమక్షంలో గూడెం చెరువు గ్రామానికి చెందిన 30కుటుంబాలను పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కూడా పాల్గొనడం జరిగింది. పార్టీలో చేరిన వారు పాతకుంట శివారెడ్డి. మహేశ్వర్ రెడ్డి. బాలిరెడ్డి. రామచంద్ర రెడ్డి. సుభాన్. మురళి ఎలక్ట్రిషన్. సూరి రాయల్. నాగేంద్ర. నరేంద్ర. సాయి. మా భాష. శివప్రసాద్. చెక్క వెంకటేష్. వేంపలాకుల బ్రదర్స్ బాలరాజు నాగరాజు. శంకర్. చెక్క ప్రసాదు. రాజశేఖర్. పి ఏసన్న ఉన్నారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారు సైనికులు లాగా పనిచేసే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి నన్ను ఎమ్మెల్యేగా చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు. బాలు. ఖాదర్. సాయి. దస్తగిరి. రామారెడ్డి. నాగేంద్రారెడ్డి. శ్రీరాములు.రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, జమ్మలమడుగు మండలం తెలుగుదేశం పార్టీ బాధ్యులు సింగం రెడ్డి నాగేశ్వర్ రెడ్డి. రాయల్ కిరణ్. పొన్న తోట శ్రీనివాసులు. మల్లికార్జున. దేవగుడి యూత్. పుల్లారెడ్డి మోహన్ రెడ్డి. ముర్ర బ్రదర్స్. పెద్దపుల్లారెడ్డి.బాలపుల్లారెడ్డి రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు, మరియు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

రాష్ట్ర టీడీపీ మహిళా కార్యదర్శి ఓబినేని సుబ్బమ్మ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాజంపేట నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళా కార్యదర్శి ఓబినేని సుబ్బమ్మ అన్నారు. శనివారం ఆమె విశాలాంధ్రతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సుఖసంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని ఒంటిమిట్ట కోదండరాముడిని వేడుకుంది. రాబోయే 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆమె జోష్యం చెప్పారు. అలాగే రాజంపేట పార్లమెంటును, రాజంపేట అసెంబ్లీని కూడా టీడీపీ కైవసం చేసుకుంటుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న అరాచక పాలనకు రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వైసీపీ పాలనతో రాష్ట్ర ప్రజలు విసుగెత్తి పోయారని రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగం చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

జనసేన పార్టీలో చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : దువ్వూరుకు చెందిన రియాల్టర్స్ పాశం లక్ష్మీ నరసయ్య, పాశం రామ్మోహన్ తమ ముఖ్య అనుచరులతో కలిసి, శనివారం మధ్యాహ్నం మంగళగిరి జనసేన కేంద్ర కార్యాలయంలో జనసేన అగ్రనాయకులు నాదేండ్ల మనోహర్ సమక్షంలో పాశం లక్ష్మీనరసయ్య, పాశం రామ్మోహన్,ఆళ్లగడ్డ న్యాయవాది పత్తి సుబ్బారామిరెడ్డి రాయల్ అలాగే దువ్వూరు నుండి అర్థాకుల భరత్, పాశం కొండయ్య,మిలిటరీ రామచంద్రుడు,సింగంశెట్టి పెద్ద సంజీవరాయుడు, నాదేండ్ల మనోహర్ చేతుల మీదుగా జనసేన కండువా కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు.

నేరారోపణలు ఎదుర్కొంటున్న జగన్ రెడ్డికి యావజ్జీవ శిక్ష తప్పదు: టిడిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : జగన్ రెడ్డి పైన ఉన్న 38 కేసుల్లో కోర్టుకు హాజరు కాకుండా 3500 కోర్టు వాయిదాలు వేసుకుంటూ తిరుగుతున్న జగన్ యావజ్జీవ శిక్ష నుండి తప్పించుకోలేదని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు పేర్కొన్నారు.శనివారం సాయంత్రం టిడిపి ప్రధాన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో అత్యధిక వాయిదాలు వేసుకుని జగన్ చరిత్ర సృష్టించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.జైల్లో పెడతారనే భయంతోనే జగన్ కోర్టుకు హాజరు కావడం లేదన్నారు.సుమారు 43 వేల కోట్ల రూపాయిలు దోపిడీ పై సిబిఐ,ఇడి అధికారులు చార్జీషీటు దాఖలు చేశారన్నారు.చంద్రబాబు వ్యక్తి గతంగా ఆర్థిక ప్రయోజనం పొందినట్టు సిఐడి ఏలాంటి అదారాలను కోర్టుకు చూపకలేక పోయింది కాబట్టి చంద్రబాబు నాయుడు కు బెయిల్ వచ్చిందన్నారు.కోర్టు పైన నమ్మకం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం చంద్రబాబు నాయుడు కోర్టుకు హాజరౌతున్నారన్నారు.జగన్ మాదిర చంద్రబాబు నాయుడు కోర్టుకు హాజరు కాకుండా ఉండలేదన్నారు.కోర్టు జడ్జి ఇచ్చిన తీర్పు ప్రకారం చంద్రబాబు నడుచుకుంటున్నారన్నారు.టిడిపి కి కోర్టులన్నా,జడ్జిలు అన్నా అపారమైన నమ్మకం అన్నారు.జగన్ సుమారు 12 లక్షల కోట్లు అప్పులు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బ్రష్టు పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నిరద్యోగ యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కావాలన్నా, అభివృద్ధి జరగాలన్నా ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రి పీఠం పై కూర్చోపెట్టడానికి టిడిపి సైనికులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు పులెల రమేష్ బాబు, పుల్లంపేట మండల అధ్యక్షులు ఆర్.సుధాకర్ నాయుడు,క్లస్టర్ ఇంఛార్జి కాకర్ల చంద్రశేఖర్, నియోజకవర్గ ఆర్టిఏస్ కో ఆర్డినేటర్ తుంగా నవీన్ కుమార్ శేఖర్ మణి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలు సుఖశాంతులతో జీవించాలి

రైతు నాయకుడు గొంగళిరెడ్డి లక్ష్మిరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జిల్లా ప్రజలు సుఖశాంతులతో జీవించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆలంఖాన్ పల్లె లక్ష్మీ రెడ్డి అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఆయనను ఘనంగా ఘనంగా శాలువాతో పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమూరి బాలదాసు మాట్లాడుతూ వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు. మూడు రోజుల పండుగ సంక్రాంతి దేశంలో దక్షిణ భారత దేశ ప్రజలకు అతి ముఖ్య పండుగ అన్నారు. రైతులు రైతు కూలీలు సంవత్సరకాలం పండించినా సిరులు ధాన్యరాసులు ఇళ్ల ముంగిట పోసి ఆనందంతో జరుపుకొనే భోగి మకర కనుమ పండుగకు పురస్కరించుకొని రైతు నాయకుడు ఆలంఖాన్పల్లె గొంగళ్రెడ్డి లక్ష్మి రెడ్డి సన్మానించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు న్యాయవాది లింగాల శివ శంకర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, జయరామిరెడ్డి, షేక్ ఇమ్రాన్, ఇలియాస్, నజీర్ అలీ, నాగేంద్ర నాయుడు, శేషయ్య నాయుడు, కోయిలకుంట్ల శ్రీనివాసులు, నాసర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి ప్రజల జీవితాలలో కొత్త కాంతులు నింపాలి

శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి కడప జిల్లా మాజీ తెలుగు ఉపాధ్యక్షులు, కుప్పాల

విశాలాంధ్ర-సిద్దవటం : తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి నిలుస్తుందని మాజీ తెలుగు యువత ఉపాధ్యక్షులు కుప్పాల వెంకటసుబ్బయ్య అన్నారు సంక్రాంతి పండుగ ప్రజలందరికీ జీవితాలలో కొత్త కాంతులు నింపాలని ఆకాంక్షించారు. పుట్టిన గడ్డమీద మమకారానికి రైతులకు ఇచ్చే గౌరవానికి సంక్రాంతి నిలుస్తుందని తన నివాసంలో ఒక ప్రకటనలో తెలియజేశారు. తెలుగు లోగిళ్ళు శుభాలకు సుఖసంతోషాలకు నెలవు కావాలని రైతులు ఇంట ఆనందాలు వెల్లి విరియాలని ఆయన ఆకాంక్షించారు. రైతన్నలు పంటలు సిరిసంపదలతో భోగభాగ్యాలతో సకాలంలో వర్షాలు పడి రైతు దిగుబడి కావాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని మండల ప్రజలకు గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆలం ఖాన్ పల్లెలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో గడపాలని తెలుగుదేశం పార్టీ మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ మన్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని 49వ డివిజన్ ఆలంఖాన్ పల్లె లో క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని చుట్టుపక్కల గ్రామాల నుండి 12 టీంలు ఈ క్రికెట్ పోటీలలో తలపడుతున్నాయని తెలిపారు. తెలుగు సంప్రదాయం ఉట్టి పడేలా సంక్రాతి సంబరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సంక్రాతి పాడిపంటలతో సుఖ సంతోషాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు కనుమ రోజు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయరామిరెడ్డి, బ్రహ్మం, బాబాఫక్రుద్దీన్,ముని కుమార్ రెడ్డి, శేఖర్,ఈశ్వరయ్య, బాబా,నాగార్జున,చుట్టుపక్కలగ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సంక్రాంతి సందర్భంగా షటిల్ టోర్నమెంట్

విశాలాంధ్ర-సుండుపల్లి: అన్నమయ్య జిల్లా సుండుపల్లి సంక్రాంతి సందర్భంగా 15 వ తేదీన కే యం ఇండోర్ స్టేడియంలో సుండుపల్లి మండల స్థాయి బొబ్బిలి పులి వారి షటిల్ పోటీలు టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు హరి కుమార్,కాలేషా,రవి,విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ బహుమతి 7000 ద్వితీయ బహుమతి 5000 తృతీయ బహుమతి 3000 ఉంటుందని కావున ఆసక్తి గల క్రీడాకారులు తమ టీమ్ పేర్లను 14వ తేదీ సాయంత్రం లోపు ఎంట్రీ ఫీజు చెల్లించి నమోదు చేసుకోవాలని తెలిపారు

ఇసుక రీచ్ ఏర్పాటుకు యత్నం-అడ్డుకున్న రైతులు

విశాలాంధ్ర-సుండుపల్లి: అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల పరిధిలోని రాయవరం ఆరోగ్య కేంద్రం ఎదురుగా బాహుదా నది లో ఇసుక రీచ్ ఏర్పాటు లో భాగంగా నదిలో రోడ్డు వేయుటకు కాంట్రాక్టర్లు చేసిన ప్రయత్నాన్ని పరిసర ప్రాంతాల రైతులు అడ్డుకున్నారు. శనివారం కడపకు చెందిన కొందరు ట్రాక్టర్లు, జె సి బి లతో బాహుదా నది వద్దకు వచ్చి ఇసుక తరలింపు లో భాగంగా నది మధ్యలో మట్టి రోడ్డు వేయుటకు మట్టి తొలడానికి ప్రయత్నించారు. ఈ విషయాన్ని పొలాల్లో వున్న రైతులు మాడితాడు,రాయవరం రైతులకు తెలిపారు. దీంతో వెంటనే జడ్పీటిసి ఇస్మాయిల్,ఆయన సోదరుడు యూసుఫ్,రాయవరం ఉప సర్పంచ్ ఆకుల శివకుమార్ తమ ప్రాంతాల రైతులతో కలిసి బాహుదా నది వద్దకు చేరుకుని ప్రతిమా కాంట్రాక్ట్ సంస్థ ప్రతి నిధులను రీచ్ అనుమతి పత్రాలను ఎవని ప్రశ్నించారు.వారి నుంచి సమాధానం లేకపోవడంతో ఇక్కడ రోడ్డు వేయాల్సిన పని లేదని,ఇసుక తరలిస్తే తమ పొలాలు ఎండిపోతాయని తెలిపారు.కాంట్రాక్ట్ సంస్థ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు.ఎస్ ఐ సూచనల మెరక్ ఏ ఎస్ ఐ,హెడ్ కానిస్టేబుల్ అక్కడికి చేరుకుని పనులను అడ్డుకిరాదని అవసరమైతే వున్నతాదికారుల వద్దకు వెళ్లాలని పోలీసులు సూచించారు. ఈ విషయం తెలుసుకున్న వైకాపా మండల అధ్యక్షులు రామస్వామి రెడ్డి బాహుదా నది వద్దకు చేరుకుని పెద్ద బలిజ పల్లె నుంచి రాయవరం పూర్తయ్యే వరకు ఎక్కడ ఇసుక రీచ్ ఏర్పాటు కుదరదని ,దాని వలన రైతులు తమ పొలాలు ఎండి పోయి ఇబ్బంది పడతారని పోలీసులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ రామ కృష్ణా రెడ్డి తో రామస్వామి రెడ్డి ఫోన్ లో మాట్లాడి ఇక్కడ అధికారులుగా రైతులకు సహకరించాలని,ఇసుక రీచ్ ఏర్పాటుకు కుదరదని తెలిపారు. బాహుదా నది లోకి వెళ్ళే దారిలో ట్రాక్టర్లు వెళ్లడానికి అవకాశం లేకుండా అక్కడక్కడ రోడ్డులో గాడి తవ్వారు.

గండిదేవస్థానం చైర్మన్‌గా కావలి కృష్ణతేజ ఖరారు

విశాలాంధ్ర-వేంపల్లె: చక్రాయపేట మండలం గండిదేవస్థానం చైర్మన్ రేసులో కావలి తేజ పేరును ఖరారు చేసినట్లు విశ్వనీయ సమాచారం.ఆ మేరకు దేవదాయశాఖ నుంచి ఉత్తర్వులు వెలువడినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం గండిదేవస్థానం చైర్మన్‌గా కొనసాగుతున్న రాఘవేంద్రప్రసాద్ పదవీకాలం ఇటీవల పూర్తయింది. ఈ క్రమంలో దేవస్థానం అధికారులు కూడా పాలక మండలి సభ్యుల నియామకం కోసం నోటిసిఫికేసన్ కూడా విడుదల చేసినట్లు తెలిసింది. దీంతో అధికార యంత్రాంగం పాలక మండలి నయామకంపై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ఈ దఫా చైర్మన్ పదవి తేజ అధిష్టించనున్నారు. వేంపల్లె మండలం వీరన్నగట్టుపల్లెకు చెందిన దేవస్థానం మాజీ చైర్మన్ కావలి విజయకుమార్ కుమారుడు ఇప్పుడు రాజకీయంగా ఎదిగారు. ప్రస్తుతం వైసీపీలో కొనసాగుతున్న తేజ వైఎస్ కుటుంబ సభ్యులకు విధేయుడుగా ఉంటూ వస్తున్నారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డిల అండదండలు కూడా తేజకు పుష్కలంగా ఉన్నట్లు ఆ పార్టీ వర్గీయులు తెలిపారు. వైసీపీ తలపెట్టిన ప్రజాహిత కార్యక్రమాలల్లో తేజ చురుగ్గా పాల్గొంటూ వస్తున్నారు. కాగా చైర్మన్ పదవికి తేజ అభ్యర్థిత్వాన్ని వైసీపీ వర్గీయులు బలపచారు. ముఖ్యంగా వైఎస్ కుటుంబ సభ్యుల అండదండలు పుష్కలంగా ఉండటంతో చైర్మన్ పదవి తేజకు దక్కినట్లు వైసీపీ నాయకులు, విశ్లేషకులు వెల్లడించారు. పాలక మండలి ఎంపిక తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు సమాచారం. తేజ చైర్మన్‌గా ఎంపిక కావడం పట్ల ఆ పార్టీ శ్రేణులు, బంధుమిత్రాదులు హర్షం వ్యక్తం చేశారు.

ముగిసిన వీక్షిత్ భారత్ సంకల్ప యాత్ర

విశాలాంధ్ర-రాయచోటి:కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గత వారం రోజులుగా గ్రామాల వారిగా జరుగుతున్న వీక్షిత్ భారత్ సంకల్ప యాత్ర సభలు శనివారం వండాడి సభతో ముగిసాయి. ఈ సందర్భంగా పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా మంజూరైన లబ్దిదారులకు బిజెపి యువమోక్ష జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్ ,ఎంపిడిఓ దివ్య,సర్పంచ్ ముసల్ రెడ్డి చేతుల మీదుగ గ్యాస్ కనక్షలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలపడానికి వీక్షిత్ భారత్ సంకల్ప యాత్ర ఉద్దేశం అని తెలిపారు.ఈ కార్యక్రమము లో కేంద్రప్రభుత్వ అందిస్తున్న 17 రకాల పథకాలు గురించి ప్రజలకు వివరించారు. అలాగే డ్రోన్ ద్వారా పొలాలకు మందులు పిచికారి చేసే విధానాన్ని డెమో ద్వారా చూపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దివ్య,వ్యవసాయ అధికారి, గీత, ఈఓపిఆర్డీ పవన్ కుమార్,సర్పంచ్ ,జమీలా బేగం,ఏపిఓ మాధవి, ఎపియం, పంచాయతీ కార్యదర్సులు మండల బీజేపీ నాయకులు సుధాకర్ రెడ్డి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

దుకాణంలోకి చొచ్చుకుపోయిన కారు



విశాలాంధ్ర- రాయచోటిటౌన్: చిన్న మండెం మండలంలోని కేశాపురం గ్రామం గుట్టమోటు ఆంజనేయ స్వామి గుడి వద్ద రాయచోటి మదనపల్లి ప్రధాన రహదారిలో శనివారం ఉదయం బ్యాంకు లోకి కారు వేగంగా వచ్చి చొచ్చుకుపోయేన సంఘటన చోటు చేసు కొంది .ఆ సమయంలో బంకు లో ఎవరు లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.వివరాలకి వెళితే గుడిలో పని చేసే పూజారి పాపయ్య అక్కడ బంకులో దుకాణం నిర్వహిస్తున్నాడు. ఉదయం బంకు తెరచి గుడిలో దీపం వెలిగించడానికి వెళ్లిన సమయంలో బెంగళూర్ నుండి దువ్వూర్ కు వెళుతున్న సాఫ్ట్ వేర్ ఉద్యోగి బానుప్రకాష్ రెడ్డి వెళుతున్న కారు అదుపు తప్పి దుకానంలోకి చొచ్చుకుపోయేంది. ఈ సంఘటనలో కారులో ఉన్న వ్యక్తికి కాలు విరిగినట్లు సమాచారం. దుకానుదారునికి దాదాపు లక్షరూపాయల వరకు నష్టం వాటిల్లింది.గాయపడిన వారిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పూర్తి సమాచారం అందవలసి ఉంది.

ప్రజాస్వామ్యమా నీవెక్కడ..?

మంత్రి పెద్దిరెడ్డి కోసం ఇంత నీచానికి దిగుతారా..??

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజాస్వామ్య దేశంలో మనం ఉన్నామా రాజ్యాంగ బద్ధమైన దేశంలో జీవిస్తున్నామా అనే అనుమానం ప్రస్తుతం నెలకొని ఉంది అని బీసీవై పార్టీ రాష్ట్ర సమన్వయ సారథి పి.డేవిడ్ ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం కడప నగరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బీసీవై పార్టీ రాష్ట్ర సమన్వయ సారథి పి.డేవిడ్ మాట్లాడుతూ ప్రస్తుతం పుంగనూరు నియోజకవర్గంలో పోలీసులని అడ్డు పెట్టుకుని పెద్దిరెడ్డి చేస్తున్న నీచరాజకీయాలు తార స్థాయికి చేరిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతున్నట్లు ఈ దుశ్చర్యలు కనబడుతున్నాయన్నారు. బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ పర్యటనను పోలీసులను అడ్డం పెట్టుకొని ఇలా అడ్డుకోవడం ముమ్మాటికీ దుర్మార్గం. బీసీవై కార్యకర్తలని సొమ్మసిల్లేలా కొట్టి అక్రమ అరెస్ట్ చేయడం దారుణం అన్నారు. పుంగనూరు లో పతాకస్థాయికి చేరిన మంత్రి రామచంద్రారెడ్డి, చిత్తూర్ ఎస్పీ రిషాంత్ రెడ్డి, డీఎస్పీ సుధాకర్ రెడ్డి, సీఐలు రాఘవరెడ్డి, కృష్ణారెడ్డిల ఆగడాలు అరాచకాలు. ఈ దుశ్చర్యలను "భారత చైతన్య యువజన పార్టీ" ఖండిస్తు రాష్ట్రవ్యాప్తంగా మంత్రి పెద్దిరెడ్డి పర్యటనలు అడ్డుకునేందుకు బీసీవై పార్టీ సిద్ధంగా ఉందని హెచ్చరికలు జారీ చేశారు.

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మైదుకూరు నియోజకవర్గంలో

రాచమల్లు రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర - మైదుకూరు : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మైదుకూరు నియోజకవర్గంలో రాచమల్లు రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి ముగ్గుల పోటీలు జరిగాయి. ముగ్గుల పోటీలలో పాల్గొనేందుకు మైదుకూరు నియోజకవర్గ మహిళలు పోటీపడ్డారు.సంక్రాంతి పండుగ ఉట్టిపడే విధంగా చక్కటి ముగ్గులు వేసి రంగులద్ది చూపరులను ఆకట్టుకున్నారు.గంట వ్యవధిలో మహిళలు రంగువల్లులను అందంగా, చుక్కలతో తీర్చిదిద్దారు. చుక్కలతో, సహజ సిద్ధంగా, సంస్కృతికి అద్దం పడుతూ ముగ్గులను తీర్చిదిద్దారు.2024 సంక్రాంతి ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి గెలుచుకున్న ఎ.లత కి 20,000 వేల రూపాయలు రెండవ బహుమతి గెలుచుకున్న జి.లలిత కి 10,000 వేల రూపాయలు. మూడవ బహుమతి గెలుచుకున్న డిపి. లక్ష్మి దేవి కి 6,000 వేల రూపాయలు నాల్గొవ బహుమతి గెలుచుకున్న ఆర్.శివ వాణి కి 4,000 వేల రూపాయలు..ఐదవ బహుమతి గెలుచుకున్న ఎస్.హరిత కి 2,000 వేల రూపాయలు.. కన్సొలేషన్ బహుమతి కింద 20 మందికి ఒకొక్కరికి రూ.1,000 రూపాయలు.. అంతే కాకుండా ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన ప్రతి మహిళకు రూ.1,500 రూపాయల విలువ గల ఒక చీర కూడా బహుమతిగా ఇవ్వడం జరిగింది. వై.యస్.ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనాన్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్స్ పి.ప్రసన్న కుమారి, బి.అమ్మణ్ణి, వి. రమాదేవి చేతుల మీదుగా విజేతలు బహుమతులు అందుకున్నారు.ఈ సందర్భంగా రాచమల్లు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగు ప్రజలకు అతిపెద్ద పండుగ సంక్రాంతి అని చెప్పారు.ఈ సంక్రాంతి ప్రజల అందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు.

ప్రతి రైతు ఈ క్రాప్ బుకింగ్ చేయించాలి

డివిజనల్ వ్యవసాయ శాఖ అధికారి నాగరాజు

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్ధవటం మండల వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో వ్యవసాయ శాఖ డివిజనల్ అధికారి నాగరాజు రైతులను ఉద్దేశించి మీడియా సమావేశంలో మాట్లాడుతూ సిద్ధవటం, అట్లూరు, గోపవరం బద్వేల్ ప్రాంతాలలో వరి ప్రధానంగా ఉందని, జ్యోతి, వన్ తాటిపల్లి మాచుపల్లి, పొన్నవోలు, పొలాల్లో వరి ప్రధాన పంటగా ఉందని అక్కడక్కడ కొంతమంది రైతులు పసుపు పంటలు కూడా రైతులు సాగు చేశారని వ్యవసాయ శాఖ డివిజనల్ అధికారి నాగరాజు తెలియజేశారు. వరి పంట రైతులు ఈక్రాప్ బుకింగ్ చేయించాలని రైతులకు తెలియజేశారు. రబి సీజన్లో వరి పంటలు ముమ్మరంగా జరుగుతున్నాయని వరి నార్ల టైం లో, 25 రోజుల నుండి ఆకు ముడత రసం పీల్చే పురుగులు ఉంటాయని దాని నివారణ కొరకు సంభవిత రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి రైతులు సలహాలు సూచనలు తీసుకోవాలని రైతులను ఉద్దేశించి ఆయన తెలియజేశారు. బొగ్గుడి వారి పల్లెలో రైతు శివరామిరెడ్డి మిరప పంట చాలా చక్కగా సాగు చేశారని వ్యవసాయ శాఖ సిబ్బందితో ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు తీసుకుని పంట దెబ్బతినకుండా రైతు జాగ్రత్త పడి అధిక దిగుబడి వచ్చేదానికి సలహాలు తీసుకున్నారని ప్రతి రైతు మండల పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి పంటలు సాగు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మా సిబ్బందితో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

చల్లా ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కృష్ణాలయం కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కొనసాగిస్తున్నారు. శనివారం స్థానిక మైదుకూరు రోడ్డులో అన్వర్ థియోటర్ వద్ద 800 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రుల ఆశయం మేరకు పేదలకు కడుపు నిండా అన్నం పెట్టాలన్న ఆశయంతో కుటుంబసభ్యుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నదాన కార్యక్రమమే కాకుండా పేద విధ్యార్ధుల విధ్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణ, రవి, ఏసునాథరెడ్డి, హరి తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్‌లో సత్తా చాటిన టౌన్ జట్టు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని గ్రామాలల్లో ఆటల పోటీలలో యువకులకు, మహిళలకు ఉత్సాహంగా ఉండేవిధంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడంతో సోమిరెడ్డిపల్లె సచివాలయం-1(టౌన్) క్రికెట్ జట్టు మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడంతో వారికి బహుమతిని బ్రహ్మంగారి మఠం ఎంపీపీ వీరనారాయణరెడ్డి, మండల ప్రత్యేకాధికారి నరసింహారెడ్డి చేతులమీదుగా బహుమతులను క్రికెట్ జట్టుకు అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సచివాలయం పరిధిలోని యువతీ యువకులు చదువుతో పాటు క్రీడారంగాన్ని కూడ ప్రోత్సహించేవిధంగా ఆరోగ్యంగా ఉండేవిధంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడంతో గ్రామాల్లో ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్నారు. నియోజికవర్గ స్థాయిలో ఎంపికైన వారికి బహుమతులతో పాటు జిల్లా రాష్ట్ర స్థాయికి కూడ ఎంపికలు, బహుమతులు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి, ఈఓపీఆర్డితో పాటు పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బద్వేల్ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

నియోజకవర్గ ఇంచార్జ్ రితీష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు. ప్రజలు సుఖ సంతోషాలతో సంక్రాంతి పండుగ జరుపుకోవాలని మొదటి రోజు భోగి పండుగ,రెండవ రోజు సంక్రాంతి, మూడవరోజు కనుమ పండుగను జరుపుకొని ప్రశాంత వాతావరణంలో కుటుంబీకులు అందరూ సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలని బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యువ నాయకుడు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తనయుడు రితీష్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం వారు విశాలాంధ్ర విలేకరితో మాట్లాడుతూ ఈ సంవత్సరం పాడిపంటలు పశు అభివృద్ధి ఘనంగా జరగాలని వ్యవసాయం కళకళలాడాలని ఆకాంక్షిస్తూ ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ప్రజలుపాడి పంటలతో సుఖ సంతోషాలతో జీవించాలి

విశాలాంధ్ర-అట్లూరు : మండల ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషాలతో జీవన ప్రయాణం చేయాలని అట్లూరు మండల ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, ఎంపీపీ పొత్తపి రమాదేవి అన్నారు. శనివారం వారు విశాలాంధ్ర విలేకరితో మాట్లాడుతూ మండల ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు సంక్రాంతి భోగి కనుమ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి పండుగకు కొత్త అల్లుళ్ల కొత్తకోడలతో ఇంటిల్లాదులు రంగురంగు ముగ్గులతో సుఖ సంతోషాలతో పాడిపంటలు పశువు అభివృద్ధి జరగాలని మరియు మండలం ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తద్వారా రైతులు అందరూ సుఖ సంతోషాలతో సుఖ జీవనం చేసుకొని ప్రశాంతం గా పండుగను జరుపుకోవాలని శ్రీ అవధూత అబ్బిరెడ్డిస్వామి నీ వేడుకున్నానన్నారు.

అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి తుపాకుల నూర్‌బాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రమేష్, పులివెందుల అసెంబ్లీ కమిటీ సభ్యుడు కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డి, సింహాద్రిపురం మండల నాయకుడు శివలు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి అంటే మహా ఇష్టమన్నారు. ఏడాదిలో వచ్చే తొలి పండుగ సంక్రాంతిని ప్రజలు ఎంతో ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. . ఈ నేపథ్యంలో ఈ ఏడాదిలో సకాలంలో వర్షాలు కురవాలని, సిరిసంపదలతో తులతూగాలని, ధాన్యరాసులతో కళకళలాడాలని రాష్ట్రం సుబిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు వెల్లడించారు. రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ నాయకులు, యావన్మంది ప్రజానీకానిరి వారు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

టీటీడీ బోర్డు మెంబర్‌ను కలిసిన యువనేతలు

విశాలాంధ్ర-చెన్నూరు : తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు డైరెక్టర్ ఆర్.వి.సుబ్బారెడ్డి (మానీబాబు)ను వైసీపీ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మళ్ల సాయికుమార్‌రెడ్డి, అసిస్టెంట్ కోఆర్డినేటర్ సతీష్‌కుమార్‌లు శనివారం ఆర్‌వి సుబ్బారెడ్డి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

సంక్రాంతి కోడిపందేలు పేకాట నిషేధం

విశాలాంధ్ర-అట్లూరు : తెలుగు ప్రజలందరూ అత్యంత సాంప్రదాయబద్ధంగా జరుపుకొనె సంక్రాంతి పండుగకు కోడి పందాలు, పేకాట వంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని అట్లూరు ఎస్సై కేసరాజు ఒక ప్రకటనలో తెలిపారు. అత్యంత భక్తి శ్రద్ధలతో సంతోషాలతో మూడు రోజులు పాటు పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. పండుగల సమయంలో కోడిపందాలు జూదాలకు ఒక్కరు సహ సించిన ఉపేక్షించేది లేదని చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలియపరిచారు. పండుగలకు ఇతర ఊర్లకు వెళుతున్న వారు తమ ఇంటిలోని నగదు, బంగారం లాంటి విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అంగరంగ వైభవంగా మన ఊరు.. మన ఆట

పలు మండలాలో జనసేన ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు-పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు

విశాలాంధ్ర -రాజంపేట: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శనివారం రాజంపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు.. మన ఆట వీర మహిళల సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రంలోని పలు మండలాలలో అంగరంగవైభవంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథులుగా రాజంపేట జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి దినేష్, రాజంపేట జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజంపేట పట్టణంలోని మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోటీలలో పలువురు వీర మహిళలు వేసిన ముగ్గులను ఎంతోమందిని ఆకర్షించాయి.పలువురు మహిళలు విరివిగా పాల్గొని పోటా పోటీగా రంగవల్లలను వేయడం జరిగింది. అనంతరం రాజంపేట సమన్వయకర్త అతికారి దినేష్, పార్టీ నాయకులు అతికారి కృష్ణ మాట్లాడుతూ ఈ సంక్రాంతి ప్రతి కుటుంబంలో సంతోషాలను వెల్లి విరియాలన్నారు. ఇక వైసిపి పాలన ముగియడం తప్పదని, రానున్నది జనసేన, టిడిపి పాలన అని ఆయన అన్నారు. ఈ సంక్రాంతి వైసిపి వారికి చివరి పండగ అన్నారు. ఈ పాలనలో పేద, బడుగు, బలహీన వర్గాలు పండుగ అనే మాటను మరిచారన్నారు. నిత్యావసరు సరుకులను అన్ని పెనుభారంగా మారడం జరిగిందన్నారు. వీటన్నీటి చరమగీతం పాడే రోజులు దగ్గరలో ఉందన్నారు. అనంతరం గెలుపొందిన వీరమహిళలకు నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మొదటి బహుమతిగా మహిళకు 30 వేలు, రెండవ బహుమతి గెలుపొందిన వారికి 20 వేలు, మూడవ బహుమతి పొందిన వీర మహిళకు 10 వేల రూపాయలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజంపేట, నందలూరు మండలాలకు జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, పలువురు ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విద్యనభ్యసించిన పాఠశాల అభివృద్ధికి చేయూత

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మూడు దశాబ్దాల పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి మాట్లాడుతూ విద్యనభ్యసించిన పాఠశాలను, గురువులను మరువకుండా మధుర జ్ఞాపకాలను నెమరవేసుకునేలా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం మంచి సాంప్రదాయం అన్నారు.అనంతరం పూర్వపు ప్రధానోపాధ్యాయులు బి.రెడ్డన్న, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు మోహిద్దీన్ మాట్లాడుతూ చిన్నప్పుడు చదివిన పాఠశాలను మరువకుండా పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందించి బడి ఋణం తీర్చుకోవడం అభినందనీయ మన్నారు.అనంతరం గురువులు మల్లన్న,న రసింహారెడ్డిలను పూలమాలలు,దుశ్శాలువలతో సన్మానించారు.ఈసందర్భంగా ఒక్కొక్కరు మాట్లాడుతూ తమ కుటుంబ విశేషాలు, పరిచయాలు ఏస్థాయి నుంచి ఇప్పుడు ఏస్థాయిలో వున్నారు అనే విశేషాలు మిత్రులతో పంచుకున్నారు.చివరగా పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమ భాద్యతలను విజయవంతంగా నిర్వహించిన పాఠశాల ఉపాధ్యాయుడు గౌస్ మొద్దీన్ ను పలువురు అభినందించారు.ఈకార్యక్రమనికి విచ్చేసిన అతిథులకు భోజన వసతిని వైకాపా నాయకులు వెంకటరమణ రెడ్డి,మల్లికార్జున ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమంలో పలు వురు పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా పుత్తా లక్ష్మి రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -వల్లూరు : టిడిపి యువ నాయకుడు పుత్తా లక్ష్మి రెడ్డి జన్మదిన వేడుకలు వల్లూరు గంగాయపల్లి వద్ద అక్షితల ఒబాయపల్లి క్రికెట్ ప్రీమియర్ లీగ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం పుత్త లక్ష్మిరెడ్డికి అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు లక్ష్మిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ రామకృష్ణారెడ్డి, టిడిపి బూత్ ఇంచార్జ్ మామిళ్ల చెన్నారెడ్డి, దర్శ వెంకట సుబ్బారాయుడు, ఎల్లారెడ్డి, ఓబులేసు, సర్దార్ హుస్సేన్, క్రీడాకారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ చేయూత మహిళా మార్ట్ ప్రారంభం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన వై.యస్.ఆర్ చేయూత మహిళ మార్టును ఎమ్మెల్సీ డిసి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా, జిల్లా కలెక్టర్ విజయరామరాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహిళా మార్ట్ మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహా దారులు నాగార్జున రెడ్డి, ఆర్డీవో ఆకుల వెంకటరమణ, బద్వేల్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణారెడ్డి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, ఎమ్మార్వో, డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ధర్మం, భక్తి మార్గాన నడవాలి

జామియా నూరుల్లా ట్రస్ట్ అధినేత క్వారి అబ్దుల్ సుబాన్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ప్రతి ఒక్కరు ధర్మం మార్గము, భక్తి మార్గములలో నడవాలని అప్పుడే మనం స్వర్గానికి అర్హులవుతామని జామియా నూరుల్లా ట్రస్ట్ అధినేత క్వారి అబ్దుల్ సుబాన్ అన్నారు. ఆయన ప్రతి రెండవ శనివారం పేద ప్రజలకు, ఇమామ్‌లకు, మౌజన్‌లకు ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమానికి సిద్దవటం, ఒంటిమిట్ట, నందలూరు మండలాల్లోని పేద మహిళలు, పేదలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దానధర్మాలు అలవాటుచేసుకోవాలని నీవు సంపాదించిన దాంట్లో కొంతవరకైనా దానం చేస్తే మనశ్శాంతి లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ అల్లా చెప్పిన సన్మార్గంలో నడవాలన్నారు. ఈ నెల 26, 27 తేదీలలో మలకాటపల్లె క్రాస్‌లో ఉన్న మదరసాలో ఇస్తిమా జరుగుతుందని ఈ ఇస్తిమాకు పెద్ద ఎత్తున కడప జిల్లా ముస్లిం సోదరులు హాజరవుతారని ఈ ఇస్తిమా వలన మనిషి మనుగడ ధర్మ మార్గంలో ఎలా పయనించాలనే సందేశం ఉంటుందని ప్రతి ముస్లిం సోదరుడు హాజరుకావాలని ఆయన ఇమామ్, మౌజన్‌లకు ఆదేశించారు. మండల చుట్టుపక్కల ప్రజలు కాకుండా కడప జిల్లా ప్రజలు రాయలసీమ ప్రజలు దాదాపు పదివేల మంది హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమాన్ని ముస్లిం సోదరులు విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి:శనివారం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి దర్శించుకున్నారు. స్వామి వారి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, వర్షాలు సంవృద్ధిగా కురవాలని, రైతులు,ప్రజలు సుభిక్షంగా ఉండాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు.

దర్గా ధ్వజారోహణం కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టం

ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ సలావుద్దీన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం రవీంద్రనగర్ లో 1860 వ సంవత్సరం నుండి వెలిసివున్న హజరత్ సయ్యద్ షా గౌస్ శర్మద్ ఖాద్రి చారిత్రాత్మక దర్గా ఉరుసుకు ముందు జరిగే ధ్వజారోహణం(నిషాన్) కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని కడప అసెంబ్లీ ఇండిపెండెంట్ అభ్యర్థి సంఘసేవకులు సయ్యద్ సలావుద్దీన్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం రాత్రి దర్గా ధ్వజారోహణం లో పాల్గొని దరగస్వామి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతు రవీంద్రనగర్ హుజ్రా మసీదు,దర్గా రెండు ఒకే కాలానికి చెందినవి అన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటే మనసుకు ప్రశాంతత,శరీరానికి ఆరోగ్యం కలుగుతుందన్నారు. దర్గా పీఠాధిపతి సయ్యద్ షా ఇలియాస్ బాషా ఖాద్రి మాట్లాడుతు ఈ నెల 25 వ తేదీ గురువారం గుందోత్సవం తో ప్రారంభమయ్యే ఉరుసు ఉత్సవాలు 26 వ తేదీ శుక్రవారం రాత్రి అన్నదాన కార్యక్రమం తహలీల్ శనివారం ఫాతెహ కార్యక్రమంతో ముగిస్తాయన్నారు. హిందు ముస్లిం సోదరులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలన్నారు.అనంతరం కడప అసెంబ్లీ కి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయుచున్న సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అరిఫుల్లా, హ్యూమన్ రైట్స్ షా మహమ్మద్, డెప్యూటీ సీఎం అల్లుడు షేక్ ఉమేర్, మాజీ కార్పొరేటర్ అల్తాఫ్,ఖాజా, ఆయూబ్ ఖాన్,ఖాన్ కా రిస్తా తారిక్ అలీ,దర్గా ప్రతినిధులు సునార్ కరీముల్లా, అలీం బాష,అక్బర్ బుఖారీ,పర్వేజ్, ఆర్గనైజర్ నాసిర్(బాబు భాయ్),కూల్ డ్రింక్ నాసిర్,నాయబ్ రసూల్, భక్తులు పాల్గొన్నారు.

ముగిసిన పసుపులేటి బ్రహ్మయ్య స్మారక పోటీలు

హ్యాండ్ బాల్ ఛాంపియన్ వెస్ట్ గోదావరి

విశాలాంధ్ర - రాజంపేట: ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి రాజంపేట మాజీ శాసనసభ్యులు స్వర్గీయ పసుపులేటి బ్రహ్మయ్య 68వజయంతి సందర్భంగా ఆయన కుమారులైన జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ పసుపులేటి వీర ప్రదీప్ కుమార్, ఆర్గనైజ్ సెక్రెటరీ వీర పవన్ కుమార్ లు పసుపులేటి ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజంపేట మండలం తాళ్లపాక రోడ్డులోని శాన్వి ఇంటర్నేషనల్ పాఠశాల నందు 45వ రాష్ట్ర స్థాయి బాలికల అండర్ 19 హాండ్ బాల్ పోటీలో ఛాంపియన్గా వెస్ట్ గోదావరి నిలిచింది. అదేవిధంగా అదేవిధంగా విజయనగరం జట్టు ద్వితీయస్థానం,కర్నూలు జట్టు మూడో స్థానంలో నిలచికి కప్పులతో పాటు పథకాలను కైవసం చేసుకున్నాయి ఈ పోటీలకు రాష్ట్రంలోని 12జిల్లాలకు చెందిన క్రీడాకారులు హాజరయ్యారు. వీరందరికీ పసుపులేటి ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శాన్వి పాఠశాలలో భోజన రవాణా వసతి తో పాటుఅన్ని రకాల వసతులను కల్పించారు. క్రీడా దుస్తులను అందజేశారు. అనంతరం కోచ్ లు, మేనేజర్లు, రెఫరీస్ లు స్టేట్ సెక్రెటరీ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, రాష్ట్రఆర్గనైజ్ సెక్రెటరీ రామాంజనేయులు , టెక్నికల్ కమిటీ చైర్మన్ ఎస్ చంద్రశేఖర రావు, రిఫ్రిస్ బోర్డు చైర్మన్ ఎం. సురేష్ కుమార్ ల ఆధ్వర్యంలో క్రీడాకారులకు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడా కారులకు బ్రహ్మయ్య కుమారు ప్రదీప్ పవన్ గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వీ రమణ డాక్టర్ సి సుధాకర్ చేతుల మీదుగా ఓవరాల్ ఛాంపియన్షిప్ కప్పును అందజేశారు .ఈ పోటీల్లో ఛాంపియన్గా నిలిచిన వెస్ట్ గోదావరి బీహార్ రాష్ట్రంలో ఈనెల 27 నుంచి 31వ తేదీ వరకు జాతీయస్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొండూరు భరత్ కుమార్ రాజు, ప్రిన్సిపాల్ విజయనిర్మల, సిగ జయరాం, శ్రీనిధి, ప్రభాకర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

రామాపురం ఎస్ఐగా బిఎల్ ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రామాపురం: రామాపురం ఎస్ఐగా బిఎల్ ప్రసాద్ రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన రాజంపేట టౌన్ ఎస్ఐగా పనిచేస్తూ బదిలీపై రామాపురం వచ్చారు. రామాపురంలో ఎస్సైగా పనిచేస్తూ బదిలీపై వెళ్లిన కొండారెడ్డి చాపాడు మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై ఎల్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా రామాపురం మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ సభ్యులు మర్యాదపూర్వకంగా ఆయనకు శ్రీరాములు అక్షంతలు ఇస్తూ శాలవా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి ప్రకండ అధ్యక్షులు అంజన్ రెడ్డి ఉపాధ్యక్షులు దామోదర్ నాయుడు గౌరవ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి అన్నమయ్య జిల్లా బజరంగ్దళ్ సహాయ సంయోజక వీరారెడ్డి మండల అధ్యక్షులు వెంకటనారాయణ రెడ్డి రాజేంద్ర వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపుతో ఆర్టీపీపీ సమస్యలకు పరిష్కారం

స్వార్థ ప్రయోజనాలే వైసీపీ నేతల లక్ష్యం-ప్రతి గడప తలుపు తట్టిన భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని ఆర్టీపీపీలో శనివారం బాబు షూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి నిర్వహించారు. నాయకులు ఆర్టీపీపీ చేరుకోగానే పరిశ్రమకు చెందిన యూనియన్ నాయకులు దుశ్శాలువలు, గజమాలలతో సత్కరించి టపాకులు కాల్చుతూ పూలవర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. పలువురు మహిళలు హారతులతో తిలకం దిద్ది ఆశీర్వదించారు. భూపేష్ గ్రామంలోని ప్రతి గడప తలుపు తట్టి ఆప్యాయంగా పలుకరించారు. వయోవృద్ధులను ఏం అవ్వా బాగున్నావా..తాతా ఆరోగ్యం ఎలా ఉంది అంటూ యోగ క్షేమాలను విచారించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జరుగనున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించడం ద్వారా ఆర్టీపీపీ సమస్యలకు మార్గం సుగుమం చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ హయాంలోనే ఆర్టీపీపీ ఏర్పాటు జరిగిందని తద్వారా అనేక మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించాయని గుర్తుచేశారు. 2019 ఎన్నికల ప్రచారంలో కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేస్తామని 70శాతం ఉద్యోగాలు స్థానికులకే అవకాశం కల్పిస్తామని వైసీపీ నేతలు మోసపూరిత హామీలు గుప్పించి విజయం సాధించారని గుర్తుకు తెచ్చారు. ఆర్టీపీపీని ప్రైవేటుపరం చేసే కక్షసాధింపు చర్యలకు ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. వైసీపీ నేతలు స్వార్ధ ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ కార్మికుల సంక్షేమాన్ని విస్మరించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలుగుదేశం పార్టీని గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామిరెడ్డి, బాధ్యులు మోహన్‌రెడ్డి, జనసేన మండల కోఆర్డినేటర్ జగదీష్, యూనియన్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, వీరారెడ్డి, రమణయ్య, మనోహర్, సుధాకర్‌రెడ్డి, మల్లేష్‌తో పాటు నాయకులు శ్రీనివాసులు, జగదీశ్వర్‌రెడ్డి, రవిశేఖర్, పవన్‌కుమార్ రెడ్డి, రాంప్రసాద్, చంద్ర, కుమార్ రాజా, శివకుమార్, శివశంకర్‌రావు, సాంబశివారెడ్డి, నారాయణస్వామి, విజయశేఖర్‌రెడ్డి, బాబు, నరేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, ఓబులేసు, మల్లికార్జున, టీడీపీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని గ్రామాలవారీగా ప్రజలు సంక్రాంతి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని, మద్యం సేవించి ఘర్షణలకు చోటు చేసుకున్న, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన కోడి పందాలు ఆడిన కఠిన చర్యలు తప్పవని, పోలీసుల యొక్క నిబంధనలు వ్యతిరేకించిన ఎంతటి వారిపైన అయిన చర్యలు తప్పవని ఎస్ఐ విద్యాసాగర్ పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ పర్వదినాన్ని ప్రజలందరు సంతోషంగా జరుపుకొని చెడు ఆలోచనలకు దూరంగా ఉండాలని పోలీస్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని, గ్రామాలలో పోలీస్ యొక్క నిఘా ఉంటుందని గ్రామాల్లో ప్రజల ద్వారా సమాచారం తెలుసుకోవడం జరుగుతుందని, పాత నేరస్థులపైన నిఘా పెట్టామని ఆయన పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు మైదుకూరు డీఎస్పీ వంశీధర్ గౌడ్, మైదుకూరు రూరల్ సీఐ శ్రీనాథ్‌రెడ్డి పర్యవేక్షణలో గ్రామాలపై నిఘా ఉంటుందని, ప్రతి ఒక్కరు నేటి నుంచి రెండు రోజుల పాటు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు.

కంది పంటకు మబ్బుల బెడద

విశాలాంధ్ర-తొండూరు: ఈ దపా కంది పంటకు మబ్బుల బెడద అధికమైంది. సుమారు పది రోజులుగా మబ్బులు వెంటాడడంతో దిగుబడి ఎక్కడ తగ్గిపోతుందోనని సాగు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీర్ఘకాలిక పంటగా కంది సాగు చేయడం రైతులకు పరిపాటి. ఈ క్రమంలో కొంతమంది రైతులు మిశ్రమ పంటగా మరికొంతమంది పూర్తిస్థాయిలో కంది వేశారు. పూత దశలో మబ్బులు మొదలయ్యాయి. దీంతో పూత మగ్గిపోవడం కనిపిస్తోంది. సంక్రాంతి పండుగకు కందులు ఇంటికి చేరాల్సి ఉంది. అయితే ప్రతి ఏటా సంక్రాంతి మబ్బులు కమ్ముకోవడం సహజమే. కానీ ఈ దపా ఎక్కువ రోజులు మబ్బులు వెంటాడాయి. దీంతో దిగుబడి కూడా సగానికి సగం తగ్గిపోయే అవకాశం ఉన్నట్లు రైతులు సూచనప్రాయంగా చెబుతున్నారు. ఇది ఇలా ఉండగా ఈ దపా సాగుచేసిన వేరుశనగ, పత్తి ప్రధాన పంటలు ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులను తీవ్రంగా దెబ్బతీశాయి. ఇక ప్రధాన పంటగా సాగు చేసే బుడ్డ సెనగ పంటకు కూడా ప్రకృతి వాతావరణం అనుకూలించలేదు. ఇక ధనియాల పంట కూడా దాదాపు కనుమరుగైంది. దీంతో కంది పైనే ఆశలు నింపుకున్నారు. మబ్బులు వెంటాడడంతో రైతులు ఆశలు ఆవిరయ్యాయి. ఇలాంటి విపత్కర స్థితిలో కంది రైతులను ప్రభుత్వమే ఆదుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. ఆ దిశగా ప్రజా ప్రతినిధులు, అధికార పార్టీ నాయకులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, అధికారులు చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు.

ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర- రామాపురం: రామాపురం మండలం కసిరెడ్డి గారి పల్లె పంచాయతీ కొత్త రోడ్డు నారాయణ పురానికి చెందిన టి నాగేశ్వర్ ఇటీవల కంకర మిషన్ లో పనిచేస్తూ ఉండగా జెసిబి సామాన్లు అతని నడుము పై పడడంతో పూర్తిగా అనారోగ్యానికి గురి ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటూ ఉండగా. ఆ విషయాన్ని తెలుసుకున్న ఆ గ్రామానికి శ్రీమన్నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రేఖం నారాయణ ఆయన కుమార్తె ఆ గ్రామం ఎంపీటీసీ రేఖం తులసి. రేఖం మనోజ్ కుమార్. సంక్రాంతి పండగ దృశ్య నిత్యవసర సరుకులు బియ్యము తో పాటు నగదును ఆయనకు శనివారం కుటుంబ సభ్యులకు అందించారు.

నగదు పట్టివేత

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల సీఐ ఎస్.చిరంజీవి ఆదేశాల మేరకు పోరుమామిళ్ల ఎస్ఐ వి.మల్లికార్జునరెడ్డి చెక్‌పోస్టు సిబ్బందితో కలిసి గత అర్ధరాత్రి తనిఖీలు నిర్వహించారు. కాగా మదనపల్లి నుండి మార్కాపురం వెళుతున్న ఏపీ39 జీవన్ 9966 నెంబరు గల కారును ఆపి ఆ కారును తనిఖీ చేయడం జరిగింది. అందులో మార్కాపురంకు చెందిన చిరంజీవి అనే వ్యక్తి ఎలాంటి బిల్లులు లేకుండా రూ.6లక్షల నగదును కలిగి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆ నగదును స్వాధీన పరచుకొని కారును సీజ్‌చేసి ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ వారికి అప్పగించినట్లు స్థానిక పోలీసులు తెలియజేశారు.

అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర-పులివెందుల: చక్రాయపేట మండలం మారెళ్లమడక పంచాయతీ పరిధిలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండిక్షేత్రంలో శనివారం శాశ్వత నిత్య అన్నదాన పథకానికి పులివెందులకు చెందిన మిట్టా ఈశ్వరమ్మ, నారాయణశ్రేష్టి దంతపుల కుమారుడు మల్లికార్జున జ్ఞాపకార్థం రూ. 1,00,116లు విరాళమిచ్చినట్లు ఈవో ముకుందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, నారాయణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పెట్రోల్ పోసుకొని యువతి ఆత్మహత్యా యత్నం..

విశాలాంధ్ర-మదనపల్లి : పెద్దతిప్పసముద్రం కు చెందిన ఓ మైనర్ విద్యా ర్థిని మనస్థాపంతో ఒం టికి పెట్రోల్ పోసుకుని నిప్పు పట్టించుకుని ఆత్మ హత్యాయత్నానికి పాల్ప డింది. పెద్ద తిప్ప సము ద్రంలో తీవ్ర కలగలం రేపిన ఘటనకు సంబ ధించి బాధితురాలు కుటుంబ సభ్యులు పిటిఎం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పిటిఎం కు చెందిన చాంద్ బాష కుమార్తె (18) బి.కొత్తకోటలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోందని తెలిపారు .ఇటీవల జరిగిన పరీక్షలు సరిగా వ్రాయలేదని ఇంట్లో కుమిలి పోయేదన్నారు .శనివారం ఉదయం ద్విచక్ర వాహనం కొరకు తెచ్చిన పెట్రోల్ పోసుకొని నిప్పంటించు కొందన్నారు . కుటుంబీకులు గమనించి 108 వాహనానికి సమాచారం అందించి బి. కొత్తకోట ప్రభుత్వా సుపత్రికి తరలించారు .పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి, పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో కుటుంబీకులు వెంటనే విద్యార్థినిని బెంగళూరుకు తరలించినట్లు తెలిపారు. ఘటనపై పేటీఎం పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీంద్రబాబు తెలిపారు.

జనసేన అధినేత పవన్‌ను కలిసిన కలప రవి

విశాలాంధ్ర-పీలేరు: జనసేన పార్టీ అధినేత అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను జనసేన పార్టీ ఉమ్మ డి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి విజయవాడలోని మం గళగిరిలో జనసేన పార్టీ కార్యాలయంలో కలి శారు. ఈ సంద ర్భంగా ఆయన విశాలాంధ్రతో చరవాణి ద్వారా మాట్లాడుతూ జిల్లా పరిధిలో జనసేన పార్టీ నిర్వహించే కార్యక్రమల గురించి ఆయనకు వివరించామని తెలిపారు. పార్టీ కార్యక్రమాలలో పాల్గొని యువతీ, యువకులను ప్రోత్సహిస్తూ చైతన్య పరుస్తూ గ్రామ స్థాయి నుండి జిల్లా కమిటీలు వేయాలని పార్టీకి కష్టపడమే కాకుండా ఇష్టపడి పని చేసే వారిని కచ్చితంగా గుర్తిస్తామని పార్టీని మరింత బలోపేతం చేయడానికి జనసైనికులు కష్టపడాలని పవన్ కళ్యాణ్ కలప రవికి సూచించినట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ కలిసిన వారిలో కలప రవితోపాటు జనసేన పార్టీ పీలేరు మండల అధ్యక్షులు మోహనకృష్ణ, కార్యదర్శి హరీష్ ఉన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలో పాల్గొనండి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే సంక్రాంతి సంబరాలలో భాగంగా సంక్రాంతి ముగ్గుల పోట లలో పాల్గొనదలని లైన్స్ క్లబ్ అధ్యక్షులు సురేంద్ర నాథరెడ్డి, కార్యదర్శి సుబ్రహ్మణ్యం తెలిపారు. సంక్రాంతి ముగ్గుల పోటీలు పాల్గొనదల్చినవారు ఆదివారం రాత్రి ఎనిమిది గంటల లోపల వారి పేరు, ఫోన్ నెంబర్, చిరునామా, డోర్ నెంబర్, వీధి పేరు, టైప్ చేసి తమ వాట్సాప్‌లో ఇచ్చిన నెంబర్ల ప్రకారం 9441392689, 950 222334, 9440270883 వాట్సాప్ లకు పంపించాలని తెలిపారు. సోమవారం వేకువ జామున ఎవరైతే పోటీలో పాల్గొంటున్న వారు,వారి ఇంటి వద్దనే వచ్చి ముగ్గులను పరి శీలించి అందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందివ్వడం జరుగుతుందని తెలిపారు.

చంద్రబాబు సభకు యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టండి

టీడీపీ జాతీయనేత కిషోర్ కుమార్ రెడ్డి పిలుపు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరులో జరగనున్న రా.. కదలిరా.చంద్రబాబు బహిరంగ సభకు యుద్ధప్రాతిపదికగా పనులు చేపట్టాలని,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశం చారు.ఆయన శనివారం పీలేరు ప్రాంతంలో 24న జరగనున్న రా కదలిరా చంద్ర బాబు సభ ప్రాంగణం పరిశీలించారు.ఈ కార్యక్రమానికి గత వారం రోజులుగా అవిశ్రాంతతతో నియోజకవర్గ పరిధిలో కిషోర్ కుమార్ రెడ్డి ఐదు మండలాలు పర్యటించి సభాసమావేశాలు నిర్వహించారు.ఇక ప్రతి సంవత్సరం లాగే 14,15,16 తేదీల్లో సంక్రాంతి పండుగ రావడంతో అందరూ సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలని అందరినీ ఆకాంక్షించారు.అనంతరం 17న పీలేరు మండల నాయకులు, కార్యకర్తలతో ఉదయం పదినుండి సాయంత్రం నాలుగు వరకు గ్రామీణ ప్రాంతాల,పట్టణ నాయకులతో పలు ప్రాంతాలనుండి,ప్రజలు,కార్యకర్తలు, అభిమా నులను తరలించేందుకు సమావేశం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం అందించారు.ఏది ఏమైనా పీలేరులో చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా చేపట్టే కార్యక్రమం కిషోర్ కుమార్ రెడ్డి భుజస్కందాలపై ఉంది. ఈ కార్యక్రమం సక్సెస్ ఫుల్ అవుతే కిషోర్ కుమార్ రెడ్డి ఆనందానికి అవధులుండవు.ఆయన స్థానం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీలో శాసనంగా మారే అవకాశాలు లేక పోలేదని ప్రజలు,అభిమానులు అంటున్నారు. గతంలో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా ఉన్న కాలంలో రాష్ట్ర, జిల్లా అభివృద్ధి కిషోర్ కుమార్ రెడ్డి కనుసన్నల్లోనే జరిగాయని అంటున్నారు.ఈ కార్యక్రమంలో పీలేరు మండల అధ్యక్షులు వారణాసి శ్రీకాంత్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు అమర నాద రెడ్డి, వాల్మీకీపురం నాయకులు నిరంజన్ రెడ్డి, నియోజకవర్గ బిసి అధ్యక్షులు వసంతల రాజా తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సభను విజయవంతం చేద్దాం

తెదేపా శ్రేణులకు కిషోర్ పిలుపు

విశాలాంధ్ర.-వాల్మీకిపురం :ఈనెల 24న పీలేరులో నిర్వహించు బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రానున్నారని అధిక సంఖ్యలో తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం చింతపర్తి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన తెదేపా కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలు కలిపి పీలేరులో సభ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హాజరవుతారని తెలిపారు. ప్రతి గ్రామం నుంచి తెదేపా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభ విజయవంతం చేయాలని ఆయన అన్నారు. మండలంలోని ప్రతి గ్రామ బూత్ స్థాయి కమిటీ నాయకులను పిలిచి ప్రత్యేకంగా మాట్లాడి కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు చేయాల్సిన పలు అంశాల పట్ల చేశారు. ద్విచక్ర వాహనాలు అధిక సంఖ్యలో రావాలని యువ కార్యకర్తలను కోరారు. మండల జనసేన నాయకులు కార్యకర్తలతో కిషోర్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడడం జరిగింది. ప్రత్యేక ఆకర్షణ జనసేన దేనిని ఉత్సాహభరితంగా కార్యక్రమం విజయవంతం చేయాలని వారితో ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కంభం నిరంజన్ రెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ ఎస్సీ మైనార్టీ నాయకులు వల్లిగట్ల వెంకటరమణ ముని వెంకటరమణ, చింతపర్తి తెదేపా నాయకులు శేషాద్రి రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ముక్కసం రామకృష్ణ, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ బాషా, మండల మైనార్టీ నాయకులు మొహియొద్దీన్ అలీ ఖాన్, కువైట్ సయ్యద్ బాషా, మాజీ సర్పంచ్ రాజేంద్ర ఆచారి, సీనియర్ నాయకులు కోసూరి చంద్రమౌళి, పివి నారాయణ, తెదేపా మహిళా నాయకురాలు స్వర్ణలత, జనసేన మండల అధ్యక్షుడు మండే కిషోర్, ఉపాధ్యక్షుడు ప్రభాకర్ ,బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రచందనం స్వాధీనం

విశాలాంధ్ర-పీలేరు: ఎర్రచందనంతో పాటు కారును కూడా స్వాధీనం చేసుకున్నామని పీలేరు డి ఎఫ్ ఓ సంచారదళ విభాగం అధికారి జేవి.సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు అందిన రహస్య సమాచారంమేరకు సుండుపల్లి పరిసర ప్రాంతాల నుండి తమిళనాడు రాష్ట్రానికి అక్రమంగా ఎర్ర చందనం రవాణా చేయడం జరుగుతున్నదని అతి రహస్య సమాచారం మేరకు పీలేరు అటవీ శాఖ, ఎఫ్ఎస్పి పార్టీ రెండు బృందాలుగా ఏర్పడి మహల్ మరియు గుర్రంకొండ వద్ద తమ సిబ్బందిని ప్రత్యేక నిఘాల బృందాలుగా ఏర్పాటు చేశామని తెలిపారు. సుండుపల్లి నుండి అటువైపుగా వస్తున్న కారు అతివేగముగా వస్తున్నాడన్ని తమ సిబ్బంది గమనించే లోపు కారు ఆపకుండా అతివేగముగా కలకడలోని మంగళపల్లి చీకటిలో కారు ఆపి డ్రైవరు, ఇంకొక వ్యక్తి పారిపోయాడని తెలిపారు. తమ సిబ్బందితో కారును తనిఖీ చేయగా అందులో ఆరు ఎర్రచందనపు దుంగలు వాటి బరువు 180 కేజీలు ఉంటాయని కారుతో సహా ఎర్రచందనం విలువ 9 లక్షలు ఉంటుందని అంచనా వేశామని తెలిపారు. ఈ దాడిలో ఎఫ్ ఆర్ ఓ.,ఎఫ్ ఎస్ వి వెంకటరమణ, ప్రతాప్, ఎఫ్బి ఓలు ప్రభు తేజ,వెంకటేష్, డ్రైవర్లు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ప్రైవేట్ బస్సుపై దాడి

విశాలాంధ్ర-రామసముద్రం :ఓ ప్రైవేట్ బస్సు పై దాడి చేసిన సంఘటన శనివారం రామసముద్రం మండలంలో జరిగింది. కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నుండి రామ సముద్రం మీదుగా తిరుపతికి రోజు సాయంత్రం ఐదు గంటలకు వెళ్లి తిరిగి ఉదయం 5 గంటలకు బెంగళూరుకు కర్ణాటకకు చెందిన ఒక ప్రైవేట్ బస్సు వెళు తుంది. ఈ నేపథ్యంలో దిన్నిపల్లె వద్ద అదే గ్రామానికి చెందిన కొందరు బస్సుపై దాడి చేసి అద్దాలు ధ్వంసం చేసినట్లు పోలీసులు తెలిపారు. డ్రైవర్ పైన దాడి చేసినట్లు చెప్పారు. పూర్తి విషయాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. అయితే ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదని స్థానికులు తెలిపారు.

యుటిఎఫ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలు మున్నా టీం

విశాలాంధ్ర-పీలేరు: యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల ఆరో తేదీ నుంచి నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ 20 టీములు పాల్గొనగా ఫైనల్ మ్యాచ్ మున్నా టీమ్ మరియు కొత్తపేట టీం మధ్య ఫైనల్ మ్యాచ్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్లో మున్నా టీం ప్రథమ బహుమతిని రు.15,116 అలాగే రన్నర్స్ కొత్తపేట టీం రు. 7,116ల ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుపొందడం జరిగింది.ఈ టోర్న మెంట్ను యుటిఎఫ్ నాయకులు, టీచర్ సుధాకర్ దంపతులు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో పాల్గొన్న యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ యువతను ప్రోత్స హించడంలో సామాజిక స్పృహ కలిగిన సంఘంగా యుటిఎఫ్ ఇలాంటి కార్యక్ర మాలు నిర్వహిస్తుందని యువత క్రీడల్లో రాణించి దేశ భవిష్యత్తుకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు శివారెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు అక్రమ భాష,కోశాధికారి చంద్రశేఖర్,రాష్ట్ర కార్యదర్శి సదాశివరెడ్డి, మాజీ గౌరవ అధ్యక్షులు రాధాకృష్ణ, వెంకటరమణ,చంగల్ రాయులు, శెట్టి సుబ్రహ్మణ్యం, క్రిష్ణమూర్తి,పోతయ్య, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ జ్యోతి పాల్గొన్నారు.

తెదేపాలో చేరిన న్యాయవాది కుటుంబీకులు

విశాలాంధ్ర-వాల్మీకిపురం: వాల్మీకిపురంకు చెందిన ప్రముఖ న్యాయవాది జి.రమణ ఆయన సతీమణి జి.స్వర్ణలత శనివారం చింతపర్తి లో నిర్వహించిన తెదేపా కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి తన భర్త న్యాయవాదిగా ఎన్నో సేవలు అందిస్తున్నారని పేదలకు తమ బిసి కమ్యూనిటీ కి అండగా నిలుస్తున్నారని తమ వంతు సహాయం చేస్తున్నారని. అదే స్ఫూర్తితో తాను కూడా తెలుగుదేశం పార్టీలో చేరి తనవంతు సహకారం పార్టీకి ప్రజలకు అందిస్తానని ఆమె తెలిపారు. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని చంద్రబాబు ఆశయాలు నచ్చి పార్టీలో చేరడం జరిగిందని ఆమె తెలిపారు.

షేక్ గౌస్ పీర్‌కు సత్కారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉప ముఖ్యమంత్రి అంజద్ బాషా పర్సనల్ సెక్రెటరీ షేక్ గౌస్ పీర్, మైనారిటీ సంక్షేమ శాఖ లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్ బాషా చేతుల మీదుగా రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) వ్యవస్థాపకులు సయ్యద్ హిదాయతుల్ల, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, సిఇడిఎం రాష్ట్ర డైరెక్టర్ మస్తాన్ వలీలు కడప క్యాంపు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రూట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ మైనారిటీ ఉద్యోగ ఉపాధ్యాయుల ఆణిముత్యం షేక్ గౌస్ పీర్ అని, అంకిత భావంతో విధులు నిర్వర్తించి అందరి మన్ననలు పొందుతూ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రూట రాష్ట్ర నాయకులు ముహమ్మద్ అయ్యూబ్, హాజి హకీం సాహెబ్, సయ్యద్ సిరాజుద్దిన్, అఫ్జల్ బాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి జాకిర్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

సాయినగర్లో టీడీపీలోకి 300 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో పద్మశాలి కల్యాణ మండపం పక్కన సాయినగర్లో కడపజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు, బీసీ సంక్షేమ జిల్లా అధ్యక్షుడు కత్తి రవీంద్ర, పరిటాల వెంకటరమణల ఆధ్వర్యంలో శనివారం 300 కుటుంబాలను పొలిట్ బ్యూరో రెడ్డపగారి శ్రీనివాసరెడ్డి, జిల్లా కడప అసెంబ్లీ ఇంచార్జ్ మాధవి, జనసేన జిల్లా కోఆర్డినేటర్ సుంకర శ్రీనివాసులు శాలువలు వేసి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ చేస్తున్న అరాచకాలు భూదందాలు చూసి విసికిపోయి తెలుగుదేశం పార్టీలోకి రావడం జరుగుతుందన్నారు చంద్రబాబు సీఎం అయితేనే ఈ రాష్ట్రానికి మంచి జరుగుతుందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఒక్క ఛాన్స్ అని రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. ఇప్పటికైనా అందరూ వైసిపి ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలు చూసి ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు శివ కొండారెడ్డి, 2వ డివిజన్ ఇంచార్జ్ పాతకడప కృష్ణారెడ్డి, మాజీ గ్రంధాలయం చైర్మన్ అందురి రామప్రసాద్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు చినబాబు, రాజగోపాలరెడ్డి, బీసీ నాయకులు యాటగిరి రామ ప్రసాద్, బిట్టా శ్రీధర్, పోతుగంటి పిరయ్య, వీరయ్య,సీనియర్ నాయకులు ఎంపీ సురేష్, జయకుమార్, కృష్ణమూర్తి, జనార్దన్ రెడ్డి, అల్లాఉద్దీన్, షంశుద్దిన్, జిలాని బాషా, ఎద్దుల శంకర్,నూనె బాలకృష్ణ, దేవునికడప శ్రీధర్, ఆర్యవైశ్య నాయకులు వెంకటేశ్వర్లు, మునగ శ్రీనివాసులు, వెంకట రమణ, నాయకులు, మహిళ నాయకురాలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భూపేష్ గెలుపు తధ్యం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జరగనున్న ఎన్నికల్లో జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ స్థానం నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేయనున్న చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి విజయం తధ్యమని ఆ పార్టీ తొండూరుమండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మిద్దె మురళి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఆర్టీపీపీ కాలనీలో జరిగిన బాబు షూరిటీ -భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు దక్కేవని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని గుర్తుచేశారు. జమ్మలమడుగు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే భూపేష్ గెలవాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీ ద్వారానే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ఇక్కడ స్టీల్ ప్లాంటు సాధ్యమవుతాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మురళి నియోజకవర్గ ఇన్‌చార్జి భూపేష్‌తో కలిసి టీడీపీ మేనిపెస్టోలోని అంశాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు.

పేద ప్రజల్లో వెలుగులు నింపాలన్నదే కే.కే. రెడ్డి లక్ష్యం

సంక్రాంతి సందర్భంగా అట్టహాసంగా పేదలకు బట్టలు పంపిణీ

విశాలాంధ్ర -రాజంపేట: ఎంతోమంది నిరుపేదల కుటుంబాలలో వెలుగులు నింపుతున్న ఎన్నారై కే.కే. రెడ్డి సేవలు స్ఫూర్తిదాయకమని వీరబల్లి ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ చిన్నపరెడ్డి, ఉమ్మడి జిల్లా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పోతుల వెంకటరామిరెడ్డి అన్నారు. శ్రీమతి మన్నూరు రామలక్ష్మమ్మ, మన్నూరు నారాయణరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని పెద్ద కారంపల్లి పంచాయతీలో సంక్రాంతి పురస్కరించుకొని చుట్టుపక్కల ఉన్నటువంటి 13 పల్లెల్లో ఉన్నటువంటి నిరుపేదలకు చీరలను, పంచలను, చిన్నపిల్లలకు టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది డబ్బులు సంపాదిస్తారే కానీ ఖర్చు పెట్టేందుకు ఆసక్తి చూపరన్నారు. అయితే అందుకు భిన్నంగా కేకే రెడ్డి జన్మనిచ్చిన సొంతూరి రుణం తీర్చుకునేందుకు తాను అమెరికాలో ఉంటూ సంపాదించిన సొమ్ముతో ప్రతి సంవత్సరం పేద ప్రజల కోసం సంక్రాంతికి బట్టలు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఒకవైపు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూనే మరోవైపు ఆధ్యాత్మికంగా ప్రజల్లో భక్తి భావనను పెంపొందించేందుకు దేవాలయాలకు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో కూడా తన తల్లిదండ్రుల ఫౌండేషన్ తరపున ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం వీడియో కాల్ ద్వారా కేకే రెడ్డి పెద్ద కారంపల్లి ప్రజలకు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకరంపల్లి పంచాయతీలో ఉన్నటువంటి నిరుపేద ప్రజలకు తమ ఫౌండేషన్ ద్వారా రానున్న రోజుల్లో మరెన్నో నిరంతర సేవా కార్యక్రమాలను కొనసాగించడం జరుగుతుందన్నారు. అంతకు మునుపు కేకే రెడ్డికి జన్మనిచ్చిన మాతృమూర్తి రామలక్ష్మమ్మను ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు అభినందించి, ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్లా, రాఘవేంద్ర వర్మ, ఎస్ ఎం డి భాష, పంతుల పవన్ కుమార్, కొండూరు జనార్దన్ రాజు, కుటుంబ సభ్యులు మన్నూరు వెంకటసుబ్బారెడ్డి, శుభోద్ రెడ్డి నారాయణరెడ్డి, అశోక్ రెడ్డి, శివ రామిరెడ్డి, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బట్టల పంపిణీకి అనూహ్య స్పందన..

మండల కేంద్రంలోని పెద్ద కారంపల్లి గ్రామపంచాయతీలో ఎన్నారై కే.కే. రెడ్డి స్వగృహంలో శ్రీమతి మన్నూరు రామలక్ష్మమ్మ, మన్నూరు నారాయణరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బట్టల పంపిణీకి అనూహ్య స్పందన వచ్చింది. పంచాయతీలో ఉన్నటువంటి సుమారు 13 పల్లెల నుండి 1000 మందికి పైగా బట్టల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పేద ప్రజలకు నాణ్యత మైన మరియు ఖరీదైన వస్త్రాలను సంక్రాంతి కానుకగా అందిస్తున్న కేకే రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పెద్ద కారంపల్లి పంచాయతీలో ఉన్నటువంటి నిరుపేద ప్రజలకు ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలకు జీవితాంతం రుణపడి ఉంటామని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-పులివెందుల: పలివెందుల మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీలల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ముగ్గుల పోటీలకు మహిళల నుంచి విశేష స్పందల లభించింది. ఈ పోటీలల్లో యేర్వ నాగలక్ష్మి ప్రధమ బహుమతిని అందుకున్నారు. అలాగే అన్నమయ్య జిల్లా రాయచోటిలోని సాయిబాబా ఆలయంలో శుక్రవారం నిర్వహంచిన ముగ్గుల పోటీలో కూడా నాగలక్ష్మి ప్రధమ స్థానంలో నిలిచారు. పులివెందుల ముగ్గుల పోటీల కార్యక్రమంలో విజేతలకు వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మున్సిపల్ కమిసనరు నరసింహారెడ్డి చేతుల మీదుగా బహమతులను అందజేశారు. కార్యక్రమంలో సివిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రంగులపొడికి భలే గిరాకీ

విశాలాంధ్ర-పులివెందుల: పండుగ వచ్చిదంటే చాలు రంగులపొడికి భలే గిరాకీ ఉంటుంది. ముఖ్యంగా కొత్త సంవత్సరం, సంక్రాంతి పర్వదినం వేళ వీటికి బాగా డిమాండ్ ఉంటుంది. ఈ రెండు పండుగలకు మాత్రం రంగులపొడికి డిమాండ్ ఉంటుంది. ముఖ్యంగా కొత్తసంవత్సరం, బోగి, సంక్రాంతి పండుగ రోజున ఇళ్ల ముందు అందమైన రంగవల్లులతో అలంకరించడం పరిపాటి. పట్నంతో పాటు పల్లెటూళ్లు కూడా రంగులపొడి వినియోగంలో ముందుంటాయి. ఈ గిరాకీ వల్ల రంగులపొడి వ్యాపారులకు కాస్త ఉపాధి లభిస్తుంది. ప్రస్తుతం ఈ రంగుల పొడిని తోపుడు బండ్ల మీద దుకాణాల వద్ద విక్రయించేందుకు సిద్దంగా ఉంచారు. అలాగే వివిధ స్వచ్ఛంద సంస్థలు, శిల్పారామం, అలాగే పలు ప్రభుత్వ కార్యాలయాలు కూడా ముగ్గుల పోటీలను ఏర్పాటు చేస్తారు. ప్రస్తుతం సంక్రాంతి బోగభాగ్యాలు ఉట్టిపడేలా రంగవల్లులను తీర్చిదిద్దడంలో మహిళలకు మహిళలే సాటి అంటారు. ఈ నేపధ్యంలో ఆది, సోమవారాలు పురస్కరించుకుని సంక్రాంతి పండుగ నేపధ్యంలో అందమైన రంగవల్లులు దర్శనమివ్వనున్నాయి. ఈ క్రమంలో ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశిధ్దాం.

టిడిపిలోకి 25 కుటుంబాల చేరిక

విశాలాంధ్ర-పెద్దముడియం: జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి మండలంలోని ఉలవపల్లే,కొత్తపల్లి గ్రామాల్లో పర్యటించారు. పర్యటన సందర్భంగా భూపేష్ రెడ్డి గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామిని దర్శించుకున్నారు. ఈ నేపథ్యంలో సుబ్బరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శివనాథ్ రెడ్డి సమక్షంలో ఉలవపల్లె కొత్తపల్లె గ్రామాలకు చెందిన 25 కుటుంబాలను పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. పార్టీలో చేరిన వారు ముడియం వెంకట సుధాకర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, దేవరశెట్టి రాముడు, మహేంద్ర, రామ సుబ్బారెడ్డి, పాణ్యం లక్ష్మిరెడ్డి, మల్లారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, సురేష్ కుమార్ రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, ధనిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి విల్సన్, దివాకర్, సునీల్, తదితరులు పార్టీలో చేరినారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారు సైనికులు లాగా పనిచేసే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి నన్ను ఎమ్మెల్యేగా చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు, మరియు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా పీరయ్య స్వామి అరాధనోత్సవాలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: చిన్నమండెం మండలంలోని చినర్సుపల్లి గ్రామం పిరయ్య మఠంలో 218 సంవత్సరాల క్రితం సజీవ సమాధి అయిన మహిమాన్వితుడు పిరయ్యస్వామి ఆరాదనోత్సవాలు సోమ,మంగళవారం రెండు రోజుల పాటు నాలుగవ పీఠాధిపతి నాగలింగమయ్య ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరగనున్నాయి. ఈ ఆరాదోనోత్సవాలకు భక్తులు తరలి వచ్చి పిరయ్య స్వామిని దర్శించుకొని తరించాలని మఠాధిపతి ,వారసులు తెలిపారు.

'ఉయ్యాలవాడ, బుడ్డా' విగ్రహాల ఏర్పాటుకు కృషి

ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రథమ స్వాతంత్ర్య యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, అపర దానకర్ణుడు బుడ్డా వెంగళరెడ్డి కాంస్య విగ్రహాలను కడప నగరంలో ఏర్పాటు చేసేం దుకు కృషి చేస్తామని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి హామి ఇచ్చారు. శనివారం కడపకు వచ్చిన ఆయనను నగర ప్రముఖులు బైరెడ్డి రామకృష్ణారెడ్డి, దేవగుడి చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, వైవీయూ పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డిలు కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. 1846లోనే బ్రిటీషు పాలకుల అరాచకాలకు ఎదురు తిరిగిన యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని ఈ సందర్భంగా వారు తెలిపారు.

అంగన్వాడీలపై సజ్జల బెదిరింపులు సరికాదు: తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: అంగన్వాడీలపై ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి బెదిరించడం సరికాదని పిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్ తులసి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు .ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయక తప్పదు, తెగేదాక లాగోద్దు అని హెచ్చరించడం గర్హనీయమన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టడం, ఎస్మా ప్రయోగించడం దుర్మార్గమన్నారు. అలాగే జులై మాసంలో గౌరవవేతనం ఎంతోకొంత పెంచుతామని సజ్జల వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమన్నారు. అంగన్వాడీల వ్యవస్థ మహోన్నతమైందని, బాలబాలికలు, గర్భిణీ స్త్రీలు, బాలింతల్లో పౌష్టికాహార లోపం నివారణ కోసం 1975లోనే అంగన్వాడీ వ్యవస్థను ఇందిరాగాంధీ ప్రారంభించారన్నారు. అప్పటి నుంచి అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, టీచరు, నర్సు, డాక్టరుగా బహుముఖ సేవలు అందిస్తున్నారని, కానీ వారికిస్తున్న గౌరవవేతనం నెలకు రూ.7 వేలు, రూ.11.500 లు చాలా స్వల్పమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు వీరు అనర్హులని, పదవీ విరమణ తర్వాత వీరి భవిష్యత్తు అగమ్యగోచరమని అన్నారు. అంగన్వాడీల డిమాండ్లు సహేతుకమేనని, వీరి సమ్మెకు కాంగ్రెస్ మద్దతు ఇస్తోందన్నారు. భేషజాలకు పోకుండా వీరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తులసిరెడ్డి ప్రభుత్వానికి సూచించారు.

ఆరోగ్య శ్రీ కార్డులను పంపిణి చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక వైఎంఆర్ కాలనీలోని పట్టణ ఆరోగ్య కేంద్రంనందు కొత్తగా మంజూరైన డా.వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కార్డులను కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి లబ్దిదారులకు అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతకు ముందు కేవలం రూ.5లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీ కార్డును ఇప్పుడు సంవత్సరానికి రూ.25లక్షలు వరకు ఉపయోగించుకోవచ్చు అని అన్నారు. 3257 వ్యాధులకు ఈ కార్డు చూపిస్తే ఉచితంగా వైద్యం చేసి, అలాగే ఆరోగ్య ఆసరా కింద వైద్యులు సూచించిన రోజులకు లేదా నెలలను రోజుకు రూ.225 చొప్పున నెలకు రూ.5000మించకుండా వైద్యం పొంది డిశ్చార్జ్‌అయిన తర్వాత విశ్రాంతి సమయంలో జీవనోపాధి కోల్పోయే పరిస్థితి కలగకుండా ఉండేందుకు ఇస్తారని అన్నారు. అదేవిధంగా ఆరోగ్య శ్రీ యాప్‌ని ముబైల్ నందు డౌన్‌లోడ్ చేసుకొని వాటి ద్వార మొత్తం వివరాలను తెలుసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డా.శివప్రసాద్‌రెడ్డి, డా.హిమబిందు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, సీఓ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి పండుగ వ్యాపారం రోజుకు రూ.కోటికి పైనే

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం కోడూరు టౌన్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా అన్ని రకాల వ్యాపారాలలో రోజుకు రూ.కోటి పైగానే జరుగుతున్నట్లు వ్యాపార వర్గాల అంచనా. పండుగంటే అందరికీ సంతోషమే,మరి మూడు రోజులు జరుపుకునే పండుగంటే అ సంతోషం రెట్టింపవుతుంది.భోగి, సంక్రాంతి,కనుమ పండుగలకు సంబందించిన అన్ని వస్తువుల వ్యాపారం భారీగా జరుగుతుంది.ప్రజలు పెద్ద పెద్ద దుకాణాల కంటే చిరు వ్యాపారులు, వీధి వ్యాపారుల వద్ద ఎక్కువగా కొనుగోలు చేయడానికే ప్రాధాన్యమిచ్చారు.పెద్ద పెద్ద దుకాణాలలో ధరలు అధికంగా ఉంటాయని చిన్న వ్యాపారాల వద్దనే తక్కువ ధరలకు లబిస్తున్నాయని పేదలు పేర్కొంటున్నారు.సంక్రాంతి పండుగ వేళ కొత్త బట్టలతో చిన్నారుల సంతోషాన్ని పట్టడానికి పగ్గాలు ఉండవు.విద్యా సంస్థలకు సెలవులు కావడంతో పిల్లలంతా వీధుల్లో హల్ చల్ చేస్తున్నారు.నూతన బట్టలు ఎంపిక చేసుకోవడం, గాలిపటాలు ఎగుర వేయడం, స్నేహితులతో సరదాగా ఆటలాడుకోవడం వంటివి వారిని సంతోష పెడుతున్నాయి.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి పండుగ ప్రత్యేకత ను సంతరించుకుంటోంది.పండుగ సందర్భంగా దూర ప్రాంతాల నుండి బందువులు రావడం అంతా కలిసి వేడుకలు నిర్వహించుకోవడం ఆనందదాయకమని వారంటున్నారు.మరో వైపు ప్రకృతి అరాధనలో భాగంగా పశువులను సిద్దం చేస్తున్నారు.కనుమరోజు పశువుల పండుగగా జరుపుకుంటారు.వాటిని అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజిస్తారు.ఇలా ఎ పని జరగాలన్నా ఖర్చుతోనే కూడుకుంటున్నది.అన్ని రకాల వస్తువులు కొనడానికి వచ్చిన వినియోగదారులతో కోడూరు టౌన్‌లో దుకాణాలన్ని కిటకిటలాడాయి.ఈ సందట్లో జేబు దొంగలు చేతి వాటాన్ని ప్రదర్శించారు.పోలీసు సిబ్బంది తక్కువ కాబట్టి అన్ని ప్రాంతాలలో నిఘా ఉంచలేక పోయారు.

సంక్రాంతి ప్రజల జీవితాలలో కొత్త కాంతులు నింపాలి

- శుభాకాంక్షలు తెలిపిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి నిలుస్తుందని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాలలో కొత్త కాంతులు నింపాలని ఆకాంక్షించారు. సొంత గ్రామాల మీద మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి నిలుస్తుందన్నారు. తెలుగు లోగిళ్లు శుభాలకు, సుఖ సంతోషాలకు నెలవు కావాలని, రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా జగన్ ప్రభుత్వం కృషిచేస్తోందని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందిస్తోందన్నారు. నియోజక వర్గ ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి భోగి, సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

మంటపానికి ఎమ్మెల్యే భూమి పూజ

విశాలాంధ్ర – కమలాపురం : స్థానిక అయ్యప్ప స్వామి ఆలయ సమీపంలో కమలాపురం ఎమ్మెల్యే పి.రవి రెడ్డి చేతుల మీదుగా మంటపానికి భూమి పూజ కార్యక్రమానికి నిర్వహించారు. ఎమ్మెల్యే పి రవి రెడ్డి సొంత నిధులతో మంటపానికి. నిర్మిస్తున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయంలో రూ.6 లక్షల సొంత నిధులతో మంటపానికి నిర్మించడం పుణ్య కార్యక్రమమును తెలిపారు అంతకుముందే ఆలయ అర్చకులుఎమ్మెల్యే పి రవిరెడ్డి. ఘనంగా పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ ప్రధాన అర్చకులు నరసింహ ప్రసాద్ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి. శాలవాలు కప్పి పూల దండలతో ఘనంగా. సన్మానించారు. అనం తరం అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో మంటపానికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఎమ్మెల్యే పి రవి రెడ్డి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ సి పుల్లారెడ్డి జెడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ఆర్టికల్చర్ సభ్యుడు ప్రసాద్ రెడ్డి నగర వైస్ చైర్మన్ మార్జోజోళ్ల శ్రీనివాసరెడ్డి ఎంపిటిసి జగన్మోహన్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సిఎస్ నారాయణరెడ్డి. మోహన్ రెడ్డి రాఘవరెడ్డి ఆర్విఎన్ఆర్ పాల్గొన్నారు.

సురభి నాటక ప్రదర్శనలు ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో శనివారం సురభి వారి ఆధ్వర్యంలో నాటక ప్రదర్శనలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ నాటక ప్రదర్శనలు మూడు రోజుల పాటు ప్రదర్శించనున్నట్లు అధికారులు తెలిపారు. సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని పట్టణ పరిధిలోని గరండాల రివర్ ఫ్రంట్ (రాణితోపు) వద్ద ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలను ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సురభి నాటక సంస్థ నాటక రంగానికే వన్నె తెచ్చిందన్నారు. నాటకరంగానికి జీవం పోసిన సురభి సంస్థ నేటికి అదే తరహాలో పరంపరలు కొనసాగుతుండటం మనందరి అదృష్టమన్నారు.ఏళ్ల తరబడి కొనసాగుతున్న సురభి సంస్థ మున్ముందు కూడా ఇదే తరహాలో మరెన్ని విజయాలు సాధించాలని వారు కోరారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టరు అంబకపల్లె నారాయణస్వామి, పౌరసరఫరాల డైరెక్టరు హోలు గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్లు పార్నపల్లె కిశోర్, కోడి రమణ, వైసీపీ నాయకుడు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

నగర అభివృద్ధిలో సేవాసంస్థల భాగస్వామ్యం అభినందనీయం..!

ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా' కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో.. రాజీవ్ మార్గ్‌లో ఘనంగా యోగివేమన విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నగర అభివృద్ధి, సుందరీకరణతో పాటు జిల్లా కీర్తిని ఇనుమడింపజేసే కార్యక్రమాల్లో రెడ్డిసేవాసమితి తన వంతు భాగస్వామ్యం కావడం అభినందనీయం అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాష, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిలు సంయుక్తంగా పేర్కొన్నారు. శనివారం నగరంలోని రాజీవ్ మార్గ్ లో రెడ్డి సేవా సమితి ఏర్పాటు చేసిన యోగి వేమన విగ్రహాన్ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిలు.. జెడ్పి చైర్మన్ అకేపాటి అమర్నాథ్ రెడ్డి, నగర మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామ చంద్రారెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కడప నగర అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని... అభివృద్ధిలో భాగంగా నగరంలోని అన్ని ప్రధాన రహదారులు, కూడళ్లు, అత్యంత శోభయమానంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. పార్కులు, పచ్చదనంతో నగరం చూపరులను ఆకర్షిస్తోందన్నారు. నగర అభివృద్ధితో పాటు.. జిల్లా కీర్తిని ఇనుమడింపజేసే కార్యక్రమాల్లో రెడ్డి సేవాసమితి వారు భాగస్వామ్యం కావడం అభినందనీయం అని ప్రశంశించారు. రాజీవ్ మార్గ్ లో యోగివేమన విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో జిల్లా కీర్తి మరింత వ్యాప్తం కానుందన్నారు. అలాగే నగర అభివృద్ధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అడుగులు ముందుకు వేయడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సేవాసమితి అధ్యక్షులు డా.కె. నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి, కోశాధికారి ఆదినారాయణ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పద్మప్రియ చంద్రారెడ్డి, కార్యదర్శి ఎల్. మధుసూదన్ రెడ్డి, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.